మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 110 16 సోమవారం ,మార్చి 2026 పేజీలు :12 వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇళ్ల నిర్మాణం చేస్తున్న వారికి పెండింగ్ బిల్లులను తాజాగా విడుదల చేసింది. మొత్తం రూ.28.50 కోట్లను 2,764 మంది లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. సాంకేతిక కారణాలతో పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను కూడా క్లియర్ చేస్తున్నట్టు హౌసింగ్ కార్పొరేషన్ తెలిపింది. కాగా, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ఏప్రిల్‌లో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.







నేషనలిస్ట్ వాయిస్

తెలుగు రాష్ట్రాల్లో మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, తెలంగాణలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు తరగతులు నిర్వహించనున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి. పాఠశాలలు ముగిసిన తర్వాత మధ్యాహ్న భోజనం పెట్టి పిల్లలను ఇంటికి పంపించనున్నారు.

## ఇరాన్ క్షిపణి దాడులు.. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ క్లోజ్

నేషనలిస్ట్ వాయిస్

అమెరికా–ఇజ్రాయెల్ కూటమి, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఈరోజు ఉదయం ఇరాన్ జరిపిన క్షిపణి దాడులతో దుబాయ్, కువైట్ నగరాలు దద్దరిల్లాయి. దుబాయ్‌లోని ప్రధాన ఆర్థిక కేంద్రాలు, మెరీనా, అల్ సుఫూహ్ వంటి నివాస ప్రాంతాలలో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. దుబాయ్ ఎయిర్‌పోర్టు సమీపంలో క్షిపణి శకలాలు పడటంతో విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది. భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు.

వివరాలు 2లో




నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:

దేశంలో నాలుగు రాష్ట్రాలతోపాటు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను వెల్లడించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఈ ఐదు ప్రాంతాల్లో మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మే 4న జరిగే కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

వివరాలు 2లో

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం

### టీపీసీసీ ఛీఫ్ సవాల్ స్వీకరించిన కేటీఆర్





నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:

బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్‌ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులో

## మహిళా రిజర్వేషన్లపై కేంద్రం కీలక నిర్ణయం

నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుపై కేంద్ర ప్రభుత్వం కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గాల పునర్విభజన కంటే ముందే అమలుచేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. ఈ చట్టం అమల్లోకి వస్తే తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాల్లో సుమారు 40 సీట్లు మహిళలకు కేటాయించబడతాయి. అలాగే 17 లోక్‌సభ స్థానాల్లో 56 సీట్లు మహిళలకు రావచ్చు. ఇక ఏపీలో 175 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 5758 సీట్లు మహిళలకు దక్కే అవకాశం ఉంది. 25 లోక్‌సభ స్థానాల్లో సుమారు 8 సీట్లు మహిళలకు కేటాయించే అవకాశం ఉందని అంచనా.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ..

## డీజీపీ సమక్షంలో 11 మంది సరెండర్

నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :


మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఇవాళ ఒడిశాలోని కలహాండి జిల్లాలో ఆ రాష్ట్ర డీజీపీ వై.బి. ఖురానియా సమక్షంలో డివిజనల్ కమిటీ సభ్యుడు నకుల్ సహా మొత్తం11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు, మరో ఐదుగురు పార్టీ క్యాడర్లు ఉన్నారు. వీరంతా ఒక ాాఖ–47 రైఫిల్, ఒక ఇన్‌సాస్, నాలుగు ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లు, నాలుగు సింగిల్ షాట్ తుపాకులు, భారీగా మందుగుండు సామాగ్రిని పోలీసులకు అప్పగించారు.



## అమెరికా, ఇజ్రాయెల్ నౌకలకి మాత్రమే నో ఎంట్రీ: ఇరాన్ మంత్రి

నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:

హర్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన నౌకలకే హర్మూజ్ జలసంధిని మూసివేశామని తెలిపారు. ఇతర దేశాల నౌకలు మాత్రం స్వేచ్ఛగా ప్రయాణించవచ్చని చెప్పారు. భద్రతా ఆందోళనల కారణంగా కొన్ని దేశాలు ఈ మార్గాన్ని వినియోగించడంలో వెనుకంజ వేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం చమురు ట్యాంకర్లు ఈ మార్గంలో రాకపోకలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఇదే సమయంలో ట్రంప్ చేసిన ఆరోపణలను ఖండిస్తూ, మొజ్తాబా ఖమేనీ క్షేమంగానే ఉన్నారని స్పష్టం చేశారు.



## ఖర్గ్ ద్వీపం మరిన్ని దాడులు చేస్తాం: ట్రంప్

నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :

ఖర్గ్ ద్వీపంలోని చమురు ఎగుమతి కేంద్రంపై మరిన్ని దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. హర్ముజ్ జలసంధి రక్షణ కోసం యుద్ధనౌకలను పంపాలని మిత్రదేశాలను కోరారు. అమెరికా దాడులతో ఖర్గ్ ద్వీపంలోని చాలా భాగం ధ్వంసమైందని, మరిన్ని దాడులు జరగవచ్చని అన్నారు. శనివారం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. ఖర్గ్ ద్వీపంపై మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ అన్నారు. ఇప్పటికే తమ దళాలు జరిపిన దాడుల్లో అక్కడ చాలా భాగం ధ్వంసమైందన్నారు. కానీ, సరదాగా తాము మరికొన్ని సార్లు దాన్ని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరింపు వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగింపునకు సంబంధించి ఒక ఒప్పందం కోసం చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని ట్రంప్ తెలిపారు. అయితే, అందుకు ప్రతిపాదించిన షరతులు సరిపోవని అన్నారు. యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో చర్చలు ప్రారంభించేందుకు మధ్యప్రాచ్య మిత్రదేశాలు చేసిన ప్రయత్నాలను ట్రంప్ యంత్రాంగం తిరస్కరించిందని సంబంధిత వర్గాలు మీడియాకు తెలిపాయి.



# నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి

**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:**

దేశంలో నాలుగు రాష్ట్రాలతోపాటు ఓ కేంద్ర పాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను వెల్లడించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఈ ఐదు ప్రాంతాల్లో మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగిం చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మే 4న జరిగే కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

**పోలింగ్ తేదీలు**

1. పశ్చిమ బెంగాల్ (మొత్తం స్థానాలు: 294) రాష్ట్రంలో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ: (152 స్థానాలకు ఎన్నికలు)నోటిఫికేషన్: మార్చి 30 నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6 నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9 పోలింగ్: ఏప్రిల్ 23 ఓట్ల లెక్కింపు మే 4రెండో దశ: (142 స్థానాలకు ఎన్నికలు) నోటిఫికేషన్: ఏప్రిల్ 2 నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 9 నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 10 ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 13 పోలింగ్: ఏప్రిల్ 29ఓట్ల లెక్కింపు మే 42. తమిళనాడు (మొత్తం స్థానాలు: 234) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.నోటిఫికేషన్: మార్చి 30 నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6 నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9 పోలింగ్: ఏప్రిల్ 23ఓట్ల లెక్కింపు మే 43. కేరళ (మొత్తం స్థానాలు: 140) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్: మార్చి 16 నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23 నామినేషన్ల పరిశీలన: మార్చి 24 ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26 పోలింగ్: ఏప్రిల్ 9ఓట్ల లెక్కింపు మే 44. అసోం (మొత్తం స్థానాలు: 126) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్: మార్చి 16 నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23 నామినేషన్ల పరిశీలన: మార్చి 24 ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26 పోలింగ్: ఏప్రిల్ 9ఓట్ల లెక్కింపు మే 45. పుదుచ్చేరి (మొత్తం స్థానాలు: 30) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్: మార్చి 16 నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23నామినేషన్ల పరిశీలన: మార్చి 24 ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26 పోలింగ్: ఏప్రిల్ 9 ఓట్ల లెక్కింపు మే 4

మొదటి పేజీ తరువాయి

# ఇరాన్ క్షిపణి దాడులు..దుబాయ్ ఎయిర్‌పోర్ట్ క్లోజ్

కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై కూడా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడిలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. క్షిపణి శకలాలు పడటంతో విమానాశ్రయ రన్ వే దెబ్బతిన్నట్లు సమాచారం. కువైట్‌లోని అహ్మద్ అల్–జాబర్ ఎయిర్ బేస్‌పై కూడా డ్రోన్ల దాడి జరిగినట్లు కువైట్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఈ దాడుల్లో పలువురు కువైట్ సైనికులు గాయపడ్డారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ఈ దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తన గగనతలంలోకి దూసుకొచ్చిన 9 బాలిస్టిక్ క్షిపణులను, 33 డ్రోన్లను విజయవంతంగా అడ్డుకున్నట్లు ప్రకటించింది. అయితే, క్షిపణి శకలాలు దుబాయ్‌లోని బుర్జ్ అల్ అరబ్ వంటి ప్రముఖ కట్టడాల సమీపంలో పడటంతో స్వల్ప నష్టం వాటిల్లింది. ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా జరిపిన బాంబు దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు చేస్తున్నట్లు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్ జీసీ) ప్రకటించాయి. ఈ యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల గగనతలం మూసివేయడంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్‌చెరు న్యూస్**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారం డివిజన్ ప్రాంతంలో మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కే చంద్రశేఖర్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిందని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు.అనంతరం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కే చంద్రశేఖర్ రావు దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని, ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసినట్టు తెలిపారు.నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని, ప్రజల సంక్షేమమే పార్టీ లక్ష్యమని అన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని, కే చంద్రశేఖర్ రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శెంబిపూర్ రాజు , మెట్టు కుమార్ యాదవ్ , తొంట అంజయ్య , గడిల శ్రీకాంత్ , తెలంగాణ ఉద్యమ నాయకుడు వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి , ప్రభాకర్ , జనార్దన్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి - శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 శేరిలింగంపల్లి న్యూస్**

మహిళలు భయం వీడి అన్ని రంగాల్లో మరింతగా రాణించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తుందని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని క్రిస్టల్ గార్డెన్ నందు ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని,మహిళలు అన్ని రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నారని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని,అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని,మహిళలకు ఇళ్లల్లో,బయట కూడా ప్రాధాన్యం ఉంటుందని,మహిళలు ఇంటిని చక్కదిద్దుకుంటూనే రాజకీయాలు చూసుకుంటున్నారని,ప్రతీ మహిళ అన్నివిధాలుగా ఆలోచించి ముందడుగు వేయాలని,దాంతో సత్ఫలితాలు సాధించడం సులభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,వీరేందర్ గౌడ్,మిరియాల రాఘవ రావు,ప్రభాకర్ రెడ్డి,పట్వారీ శశిధర్,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,నగేష్ నాయక్,ఒబిసి నాయకులు హరి కిషన్,సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,శివ,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు .




# మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి బొల్లారం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్ చెరు న్యూస్**

రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని బొల్లారం డివిజన్ కేంద్రంలో ఆదివారం సాయంత్రం మాజీ జెడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లా కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శంభిపూర్ రాజు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, ఆదర్శ్ రెడ్డి. తోంట అంజయ్య, రవీందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పార్కుల సుందరీకరణకు కృషి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్ చెరు న్యూస్**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పార్కుల సుందరీకరణ అభివృద్ధి పనులకు ప్రణాళికబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, శాంతినగర్ కాలనీలలో గల పార్కుల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పార్కుల అభివృద్ధి కోసం ప్రభుత్వం 37 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి పార్కులో వివిధ రకాల మొక్కలు, కుర్చీలు, చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.



# మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డికు సన్మానం





**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్ చెరు న్యూస్**

పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని హీూజ సొసైటీ కాలనీలో కార్పొరేటర్‌గా వి. సింధు ఆదర్శ్ రెడ్డి 10 సంవత్సరాల సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా హీూజ సొసైటీ నివాసితుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి చేసిన సేవలను నివాసితులు అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కోసం గత రెండు పదవీకాలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ముఖ్యంగా మీూజ నిధులు మరియు సొసైటీ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, దేవాలయానికి మరియు కమ్యూనిటీ హాల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మాణం, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి స్వంత నిధులతో గణేష్ మండపం నిర్మాణం, పార్క్ రినోవేషన్, కొత్త ౹ాజుణ లైట్ల ఏర్పాటు, సెంట్రల్ మీడియన్ నిర్మాణం, ప్రత్యేక మంజీరా వాటర్ లైన్ ఏర్పాటు, కాలనీలో బెంచీలు ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేశారు. అదేవిధంగా కాలనీలో ఔట్‌లెట్ డ్రైనేజ్ లైన్ పనులు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం కార్యక్రమంలో కమ్యూనిటీ హాల్ ముందు చెట్లు నాటడం జరిగింది. అలాగే హీూజ సొసైటీలో 32 మందికి ఆసరా పెన్షన్లు మంజూరు అయ్యేలా సహాయం చేశారు. ఇదే కాకుండా ప్రస్తుతం సుమారు ₹15 లక్షల వ్యయంతో బతుకమ్మ కుంట నిర్మాణం, గణేష్ స్టేజ్ మరియు కమ్యూనిటీ హాల్ మధ్య బేస్‌మెంట్ విభజన పనులు, ప్లంబింగ్ పనులు, ఫుడ్ సెక్షన్ స్టేజ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అలాగే ఇటీవల కాలనీ యువత కోసం ఓపెన్ జిమ్ మరియు బ్యాడ్మింటన్ కోర్ట్ కూడా మంజూరు చేయించారు. ఈ సందర్భంగా హీూజ సొసైటీ జనరల్ సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్ సుబ్రమణ్యం, మాజీ డైరెక్టర్లు, హీూజ సొసైటీ యువత మరియు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధికి కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి చేసిన సేవలను నివాసితులు అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 సదాశివపేట న్యూస్**

నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ వాజిద్ ఆధ్వర్యంలో సదాశివపేట పరిధిలోని మజీద్ అన్వర్ సాహ నయాబ్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాజిద్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైనదని, అంతేగాక హిందూ ముస్లింలు బాహి బాహీగా కలిసి ఉండాలని ఉద్దేశంతోనే ఈ ఇఫ్తార్ విందులు ఒకరికొకరు ఇచ్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి పైన అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్, అంజిరెడ్డి, నాగరాజ్, మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో సిజిఆర్ ప్రత్యేక పూజలు

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 గుమ్మడిదల న్యూస్**

బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్యా దంపతులు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం భద్రకాళి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం జరుగుతున్న రథోత్సవ పూజల్లో కూడా పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, కౌన్సిలర్లు ఆకుల మాధవి, కుమార్ గౌడ్, చక్రపాణి, ప్రమీల, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లలితా నరసింహారెడ్డి, నాయకులు హుస్సేన్, పొన్నబోయిన వేణు, గణేష్, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు బట్టల పంపిణీ

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 శేరిలింగంపల్లి న్యూస్**

రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని౹ాజీ= నగర్, చీ= నగర్ కాలనీలలో గల మసీదు ల వద్ద జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దేవ ప్రార్ధనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక ,పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికి ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్ధనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ౹ాూజ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు




# “అంజన్న ఆశీర్వాద యాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 రామచంద్రపురం న్యూస్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన కొండగట్టు దేవస్థానం వరకు చేస్తున్న “అంజన్న ఆశీర్వాద యాత్ర “లో పాల్గొని విజయవంతం చేసి అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు





# సంపాదకీయం

## పీడక పాలన నుంచి 'సేవ్ తెలంగాణ'

కరువు కాలం మీద పడి తరుముతుంటే.. తెలంగాణ జనం వలవల ఏడ్సుకుంట బొంబాయ్, దుబాయ్ వలసలు పోతున్నప్పుడు చూసి గుండెలు బాదుకున్నోడు కేసీఆర్. పల్లెపల్లెన పల్లేర్ల దారులు..బీడుబారిన పొలాలు.. పొక్కిలైన వాకిళ్లు..కన్నీరింకిన ముఖాలు చూసి బావురుమన్నోడు కేసీఆర్. ఆ వలపోత నుంచి, ఆ దుఃఖధార నుంచి పుట్టిన నినాదమే 'జై తెలంగాణ'. దగాపడిన వర్గాలతో దండుకట్టించి, తిరుగుబాటు జెండా పట్టించి, బరిగీసి కొట్లాడి తెలంగాణ తెచ్చింది కేసీఆర్. ఆయన ఎవరికి జాతిపిత అని ఇప్పుడు అడుగుతున్నవాళ్లు..పల్లెపల్లె పిడికిళ్లెత్తిననాడు ఎక్కడున్నరు? 'సారు'తో గొంతు కలిపి జై తెలంగాణ అని ఒక్కరోజైనా నినదించిండ్రా? ఇయ్యాల పచ్చబడ్డ తెలంగాణ మీద పెత్తనం చేస్తున్నరు. చేయనీ..! జనం బమిసింగ్రు..ఓటేసింగ్రు. అధికారం ఇచ్చింగ్రు. అధికారం దొరికినప్పుడు ఎట్ల చేయాలె? పాడి బర్రె తీరు రాష్ట్రాన్ని సాకి సవరిచ్చి ఇంకింత పెంపు చేయాలె. ఎకరం ఎక్కువ పారించో..బస్తా ఎక్కువ పండించో.. చూపించాలె. గోడు, గోస లేని రాజ్యంగా నిలబెట్టాలె. రెట్టింపు సంక్షేమాన్ని, సంతోషాన్ని నింపాలె, అంతకుముందు పాలించిన పాలకుడిని మరిపించాలె. కాంగ్రెస్ రెండేండ్ల ఏలుబడి ఏం చేసింది? 880 మంది రైతులను మింగింది. 126 మంది పసిపిల్లల చావులతో బడులనే వల్లకాడు చేసింది. తెలంగాణను మళ్లీ మృత్యుముఖంలో నిలిపింది. పల్లెపల్లెన మళ్లీ చావు డప్పు మోగించింది. అయినా ఈ మానవ పెను హననంతో వారికేం పని? ఖజానాల పడ్డ ఇత్తు పడ్డట్టుగా కడగ నాకాలె. అంతో ఇంతో మిగిల్తే ఢిల్లీకి మూట గట్టాలె. అంతకుమించి ఈ తెలంగాణతో వాళ్లకేం పని? ఇక్కడి జీవితాలతో వాళ్లకేం పట్టి?అధికారం అప్పజెప్పిన పొద్దు నుంచి ఈ పొద్దు వరకు గురుకులాలే మృత్యుకుహరాలై..126 మంది పసిబిడ్డల గొంతు నులిమింది. 'సారు' పూనుకొని, సాగును సక్కదిద్ది, సావు కోరల నుంచి రైతును బయటకు తీసినట్టే అనుకున్న ఆనందం కండ్ల ముందే ఆవిరైపోతున్నది. భరోసా దొరకని రైతు మళ్లీ చావు దిక్కే మొగ్గుతున్నడు. మిత్తికి పోయి, అప్పులపాలై బలవన్మరణాల బాట పడుతున్నడు. కేసీఆర్ దిగిపోయే చివరి ఏడాది నాటికి రైతు ఆత్మహత్యలను 56కు కుదించి ఆకుపచ్చ తెలంగాణను కాంగ్రెస్ పాలకుల చేతుల్లో పెట్టిండు. వాళ్లేమో ఈ రెండేండ్లలో 880 మంది రైతు ఆత్మహత్యలను ముందు పెట్టింగ్రు.కట్టుకున్న ఇండ్లను పట్టపగలే పాలకుల బుల్డోజర్ నేలమట్టం చేస్తుంటే దిక్కుతోచక బిక్కచచ్చిన జనం గగ్గోలు పెడుతున్నరు. ఆయన కొలువు కూటం మీదకి ఎక్కిన దినం నుంచి ఖమ్మం జిల్లా వెలుగుమట్ల విధ్వంసం వరకు 4 వేల ఇండ్లు కూలగొట్టినట్టు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ లెక్కలు చెప్తున్నది. మూసీ ప్రక్షాళన పేరుతో మరో 10,017 వేల ఇండ్లు నేలమట్టం చేసేదాకా నిద్రపోమని ఏలికలు గెజిట్ పత్రం పట్టుకొని తిరుగుతున్నరు.సింగపూర్ కన్సల్టెంట్లు రూపొందించిన ప్రజెంటేషన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గాలిలో గ్రాఫిక్స్ మేడలు కడుతుంటే..అచ్చంగా అమరావతి డిజైన్ల చంద్రబాబే పూనినట్టు అనిపించింది. మూసీ బాధిత జనులను, వారికి అండగా నిలిచిన ఉద్యమకారులను గృహనిర్బంధం చేసి శుక్రవారం తాజ్ కృష్ణా హోటల్‌లో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య చేసిన గ్రాఫికల్ పవర్ పాయింట్‌లో రేవంత్‌లో ఆసాంతం అబ్రకదబ్ర చంద్రబాబు నాయుడే కనిపించాడు. అభివృద్ధిని విస్మరించి, విధ్వంసాలను విస్తరించాలనే కుతూహలాన్ని..ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్‌తో నింపేసిన పవర్ పాయింట్ రంగులరాట్నం బయటపెట్టింది. 2025 డిసెంబర్‌లో రైతుల ఖాతాల్లో జమ చేయవలసిన రైతు భరోసా డబ్బులు 2026 మార్చి వరకు కూడా దిక్కులేదు. ఇంకో నెల రోజులు పోతే ఖరీఫ్ సీజన్ అందుకుంటది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిపోతున్నది. ఎన్ని దేవుండ్ల మీద ఒట్టేసి చెప్పినా..ఇప్పట్లో ఇచ్చే సూచనలైతే కనిపించటం లేదు. 'నేనైతే రైతు భరోసా వేసిన! కానీ రైతుల ఖాతాల్లో పడ్డయో, లేదో నాకైతే తెల్వది' అని ముఖ్యమంత్రి అమాయకపు ప్రకటన వెనుక మర్మమేమిటి? కేసీఆర్ ఉన్నప్పుడు సరిగ్గా నాటుకు, నాటుకు మధ్య రైతుబంధు పడ్డది. రేవంత్‌రెడ్డి వచ్చి ఓటుకు, ఓటుకు మధ్య భరోసా పెట్టిండు. ఎప్పుడు ఓట్లొస్తే అప్పుడు, ఎక్కడ ఓట్లొస్తే అక్కడ నిధులు జమ చేస్తున్నడని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు..'కేసీఆర్ రైతుబంధు రూ.5 వేల చొప్పున రెండు పంటలకే ఇచ్చిండు. మూడు పంటలు పండిస్తే మూడుసార్లు రైతుబంధు ఎందుకు ఇస్తలేవు? అతి తెలివి తేటలా?' అని నోటికి ఎంతొస్తే అంత అన్నడు. 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కౌలు రైతుకు, కమతం రైతుకు ఇద్దరికీ రైతు భరోసా! ఇప్పుడు తీసుకుంటే రూ.10 వేలే! అదే మా ప్రభుత్వం వచ్చాక రైతుభరోసా తీసుకుంటే రూ.15 వేలు!' అని నమ్మబలికిండు. గద్దెనెక్కి అసలు రంగు బయటపెట్టిండు. కౌలు రైతుకు, కమతం రైతుకు ఇద్దరికీ మొండిచెయ్యి చూపించిండు.రేవంత్ పాలనలో అంతమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం వైపు నుంచి ఒక్క ప్రకటన కూడా లేదు. నిన్నటికి నిన్న ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లోని వెల్కిచర్లలో భగీరథ ప్రయత్నంలో దగాపడిన ఓ కుటుంబం మూకుమ్మడి ఆత్మహత్యకు పాల్పడ్డది. 6 ఎకరాల భూమిలో 300 ఫీట్ల లోతుకు బోరు వేసినా నీళ్లు పడలేదు. భర్త మరో బోరు వేయించేందుకు సిద్ధమైన నేపథ్యంలో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నామనే భయంతో ఆ రైతు భార్య శైలజ తన ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఈ పాటికి పూర్తయి ఉంటే, సాగునీళ్లు అందుంటే..ఆ సావులు ఉండేవా? ఆ సామూహిక హననానికి కారణం కాంగ్రెస్ సర్కార్ కాదా?కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు మొదలు పెట్టారు. 170 టీఎంసీల జలాలను ఒడిసిపట్టి ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో 90 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన ఇంకో 10 శాతం పనులు ఇప్పటి పాలకులు పూర్తి చేసి ఉంటే పాలమూరు పచ్చబడేది. రైతు ఆత్మహత్యలు ఆగేవి. ఇటువంటి ఆలోచనలు కేసీఆర్ తప్ప ఎవరు చేస్తా రు? 'గాంధీ' కుటుంబానికి కష్టమొస్తే రూ.1,00 0 కోట్లు పోగేసి మూటగట్టి ఢిల్లీకి మోయాలనే ఆలోచన చేస్తారు. కానీ. రైతు కష్టాలు వాళ్లకు ఎందుకు తడుతయ్.

# కాంగ్రేస్ కు భారీ షాక్

## కాంగ్రేస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన

## క్యాసారం గ్రామ కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు





**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్ చెరు న్యూస్**

పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు.హైదరాబాద్ కోకాపేట లోని హరీష్ రావు నివాసంలో పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ,పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు సమక్షంలో కాంగ్రేస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ అధ్యక్షుడు అత్తెల్లి మధుసూదన్ రెడ్డి,బచ్చుగూడెం ప్రభాకర్,కైలా మాధవ రెడ్డి,శరణప్ప,భూపాల్ రెడ్డి,కె.సుధాకర్ రెడ్డి,ఎ.సుధాకర్ రెడ్డి,సయాబు శ్రీను,ఎండి.పాషా,మైలారం ప్రభాకర్,ధమ్మనగరి రాంచందర్ జోగు ధన్ రాజ్,తదితరులు పాల్గొన్నారు నూతనంగా బీఆర్ఎస్ లో చేరిన నక్క మల్లేష్ గౌడ్,కాసా ధనుంజయ్ గౌడ్,నక్క పవన్ గౌడ్,నక్క చరణ్ గౌడ్,నక్క వికాస్ గౌడ్,కాసా వినయ్ గౌడ్,పట్లోళ్ల తిరుపతి రెడ్డి,నక్క వీర స్వామి గౌడ్,నక్క సాయి గౌడ్,బచ్చుగూడెం ఎల్లయ్య యాదవ్,కాసా రాజు గౌడ్ అత్తెల్లి శ్రీకాంత్ రెడ్డి,పెద్దోళ్ల రాజు, గార్లకు మరియు ఇతర కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు

# స్వయం ఉపాది పథకాలకై దరఖాస్తుల ఆహ్వానం

## ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ 24-03-2026 -మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 మెదక్ న్యూస్**



స్వయం ఉపాధి పథకం దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి.. మెదక్ జిల్లాలో 2025-26 వార్షిక ప్రణాళిక అమలు చేయుటకు 236.60 లక్షలలో రూపాయలతో 249 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయము చేయుటకొరకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదని, అన్నారు.రవాణా రంగం: జు.ఎ. ద్విచక్రవాహనములు యూనిట్ విలువ 1.00 లక్ష రూపాయలకు గాను (119),యూనిట్లు, జు.ఎ. ఆటో రిక్షాలు (ఎలక్ట్రిక్) వాహనములు యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలకు గాను (59) యూనిట్లు మెదక్ జిల్లాకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదన్నారు.వ్యవసాయ రంగము పథకము క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలు నుండి 7.00 లక్షల రూపాయలు (12) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదనీ తెలిపారు.ట్రైనింగ్ ప్రోగ్రామ్: స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ క్రింద (59) యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినది. పైన పేర్కొన్న అన్ని పథకాలకు రూ.1.00 లక్షలోపు యూనిట్ విలువ వాటికీ 90% సబ్సిడి, రూ.1.00 నుండి 2.00 లక్షల లోపు యూనిట్ విలువ వాటికీ 80% సబ్సిడి.. రూ.2.00 లక్షల నుండి 4.00 లక్షల వరకు యూనిట్ విలువ వాటికీ 70% సబ్సిడీ, రూ.4.00 లక్షల పైన ఉన్న యూనిట్ విలువనకు 60% సబ్సిడీ మించకుండా అందజేయబడును. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులు షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు www.tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో లబ్దిదారులు తమ వివరాలు (ఆధార కార్డు, ఆదాయం, రేషన్ కార్డ్, కులధృవీకరణ పత్రము, ఫోటో, సదరము సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు పట్టాదారు పాస్ బుక్) నమోదు చేసుకోవాలనీ, వయస్సు జూలై 1 నాటికి 21 నుండి 50 సంవత్సరాల వరకు ఉండాలి. వ్యవసాయ పథకాలకు జూలై 1 నాటికి 21-60 సంవత్సరాలు స్వయం ఉపాధి కార్యక్రమాల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమానికి 18 నుండి 45 సంవత్సరాలు మరియు వేతన ఉపాధి కార్యక్రమాలకు 18 నుండి 35 సంవత్సరాలు. గత 5 సంవత్సరములలో ఎస్సీస్త్ర కార్పొరేషన్ నుండి లబ్ది పొందిన కుటుంబాల వారు అనర్హులు. స్వయం ఉపాది పథకాలకు గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు అర్హులు అన్నారు.దరఖాస్తులు తేది:24.03.2026 లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసే, హార్డ్ కాపీలను పూర్తి చేసి సంబంధిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారి/ మున్సిపల్ కమీషనర్ కార్యాలయాల్లో సమర్పించాలి. జిల్లా స్థాయి కమిటీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరగుతుందనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే





**సుల్తానాబాద్ మార్చి-15 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీకి వరకు నూతనంగా ఒక కోటి ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఆదివారం చింతకుంట విజయ రమణారావు పరిశీలించడం జరిగింది. బీటీ రోడ్డు నిర్మాణ పనులను మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డు విషయం ఎమ్మెల్యే స్థానిక కౌన్సిలర్ చింతల రాజు తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బీటీ రోడ్డును పరిశీలించి ఆ ప్రమాదకరంగా ఉన్న అటువంటి రోడ్డును సరి అయిన క్రమంలో నిర్మించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఊట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్ దాన్నాయక్ దామోదర్, గాదాసు రవి, వేగోళం అబ్బయ్య గౌడ్, ఈర్ల శేఖర్ చిలుక రాజేశం, బత్తుల దామోదర్,అసంపల్లి కనకయ్య బోదాస్ పోచయ్య, పర్వతం దేవయ్య, చెన్నూరు రవి, పల్లె వంశీ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు సామాన్యుడికి బతుకు భారంగా మారింది

**పెద్దపల్లి జిల్లా, మార్చి 15 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి)**

దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతూ సామాన్య ప్రజల జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఒకప్పుడు సాధారణంగా కొనుగోలు చేసే వస్తువులు ఇప్పుడు సామాన్యుడికి అందనంత దూరంగా మారుతున్నాయి. రోజువారీ అవసరాల కోసం మార్కెట్‌కు వెళ్లే ప్రజలు ఖాళీ చేతులతో తిరిగి రావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవన వ్యయం పెరుగుతూ ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారీ ఆర్థిక భారం పడుతోంది.ముఖ్యంగా వంట నూనెల ధరలు భారీగా పెరిగి వినియోగదారులను కలవరపెడుతున్నాయి. మార్కెట్లో గోల్డ్ రిఫైన్డ్ వంటనూనె ధర లీటరుకు సుమారు 180 రూపాయల వరకు చేరుకోవడం గమనార్హం. ఇదే సమయంలో కొన్ని కంపెనీలు ఒక లీటర్‌గా విక్రయించాల్సిన నూనెను 900 గ్రాముల ప్యాకెట్లుగా విక్రయిస్తూ వినియోగదారులపై అదనపు భారం మోపుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక లీటర్ ధరనే వసూలు చేస్తూ తక్కువ బరువు ప్యాకెట్లు ఇవ్వడం వినియోగదారులకు నష్టంగా మారిందని ప్రజలు అంటున్నారు.ఇదే సమయంలో వంటగ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగి సాధారణ కుటుంబాలకు పెద్ద భారంగా మారాయి. గృహ వంటగ్యాస్ సిలిండర్ ధర వెయ్యి రూపాయలకు పైగా చేరుకోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు నెలకు ఒక సిలిండర్ సరిపడే కుటుంబాలు ఇప్పుడు గ్యాస్ ఖర్చును తగ్గించుకునేందుకు కట్టెల పొయ్యి లేదా ఇతర మార్గాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు చెబుతున్నారు.మరోవైపు పప్పుధాన్యాలు, ధాన్య ఉత్పత్తులు, కూరగాయల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. కందిపప్పు ధర కిలోకు 160 నుంచి 180 రూపాయల వరకు, మినపప్పు కిలోకు 150 రూపాయల వరకు చేరుకోవడం వినియోగదారులకు భారంగా మారింది. శనగపప్పు, పెసరపప్పు వంటి ఇతర పప్పుధాన్యాల ధరలు కూడా పెరిగి మార్కెట్లో వినియోగదారులపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. కూరగాయల ధరలు కూడా ఒకేసారి పెరగడంతో సాధారణ కుటుంబాలు రోజువారీ వంటకు సరుకులు కొనుగోలు చేయడం కష్టంగా మారిందని మహిళలు చెబుతున్నారు. ఇక మాంసాహార పదార్థాల ధరలు కూడా సామాన్యులకు అందనంత దూరంగా చేరుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో స్కిన్‌లెస్ చికెన్ ధర కిలోకు సుమారు 220 రూపాయలకు, అలాగే సుగుణ చికెన్ ధర కిలోకు సుమారు 320 రూపాయల వరకు చేరుకోవడం గమనార్హం. ఒకప్పుడు వారానికి ఒకసారి అయినా చికెన్ కొనుగోలు చేసే కుటుంబాలు ఇప్పుడు ధరలు ఎక్కువ కావడంతో వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు అంటున్నారు.ధరల పెరుగుదలతో పేద కుటుంబాలు రోజువారీ అవసరాలను తీర్చుకోవడమే కష్టంగా మారింది. నెలసరి ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం అమాంతం పెరిగిపోవడంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి కుదేలవుతోంది. ఇప్పటికే జీవన వ్యయం పెరిగి కష్టాల్లో ఉన్న పేదలను ఈ ధరల పెరుగుదల ఇంకా పేదరికంలోకి నెట్టేస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధనవంతులకు ఈ ధరల పెరుగుదల పెద్ద సమస్య కాకపోయినా, రోజువారీ కూలి మీద జీవించే కుటుంబాలకు మాత్రం ఇది తీవ్ర ఇబ్బందిగా మారిందని పలువురు పేర్కొంటున్నారు.గతంలో ఉల్లిపాయ ధరలు పెరిగిన సందర్భంలో దేశవ్యాప్తంగా పెద్ద చర్చ జరిగింది. ధరల పెరుగుదల కారణంగా ప్రభుత్వాలు కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు అదే స్థాయిలో పెరుగుతున్నప్పటికీ, ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెట్‌లో ఏర్పడిన పరిస్థితి చూస్తే వ్యాపారులు కూడా పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. తక్కువ బరువు ప్యాకెట్లను ఎక్కువ ధరలకు విక్రయించడం, సరఫరాను నియంత్రించడం వంటి చర్యలతో వినియోగదారులపై మరింత భారం మోపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితం కష్టసాధ్యంగా మారింది. రోజువారీ జీవనాన్ని కొనసాగించడం కూడా పెద్ద సవాలుగా మారిందని ప్రజలు అంటున్నారు. కుటుంబాల నెలసరి ఖర్చులు అమాంతం పెరగడంతో పిల్లల చదువు, వైద్యం, ఇతర అవసరాలకు డబ్బులు కేటాయించడం కూడా కష్టంగా మారిందని వారు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మార్కెట్‌పై పర్యవేక్షణ పెంచి, ధరల నియంత్రణ కోసం






కఠిన చర్యలు తీసుకుంటేనే వినియోగదారులకు కొంత ఉపశమనం లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారు.ధరల పెరుగుదలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే సామాన్య ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించడం ప్రభుత్వాల ముఖ్య బాధ్యతగా ప్రజలు గుర్తుచేస్తున్నారు.

# కాకతీ మాజీ వీసి ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

**నేదునూరి కనకయ్య తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు**

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్‌మార్చ్,15**



ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రానికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కాకతీయ విశ్వ విద్యాలయ వీసీగా పనిచేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్ లో మృతి చెందారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేని వన్నారు.ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దూరవిద్య వ్యాప్తి కోసం కృషిచేసి గ్రామీణులకు సైతం విద్యను అందుబాటులోకి తెచ్చిన ప్రగతి శీల, ప్రజాస్వామ్య పాలనా వేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు.సమావేశంలో ఎకనామిక్ ఫోరం సలహాదారులు డాక్టర్ కే మురళి మాట్లాడుతూ ప్రొఫెసర్ లింగమూర్తి మూర్తి లేబర్ ఎకనామిక్స్ లోపట్టున్న గొప్ప ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు.ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ విసి లింగమూర్తి యూనివర్సిటీ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేతలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి,బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిల విడుదలకై పోరు దీక్షలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరు దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి, ఎల్ రమణ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదలలో జాప్యం చేస్తూ వల్ల చదువులు కుంటుపడేల చేస్తుందని ఆవేదన చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వ బకాయిలు విడుదల చేయడం అని అనడం బాధ్యత రాహిత్యమని అలాంటప్పుడు గత ప్రభుత్వ పన్నుల బకాయిలను ఎందుకు వాడుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో బిఆర్ఎస్ తరుపున ఈ ఫీజు బకాయిలపై మాట్లాడుతామని నాయకు తెలిపారు.ఇప్పటికైనా బేషరతుగా విద్యార్థుల బకాయిలు 500 కోట్లు వెంటనే విడుదల చేయాలనిలేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.






# శుభాకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 15**

గత నెల 19వ తారీఖు ప్రారంభమైన శుభ ముహూర్తాలకార్యక్రమాలకు ఆహ్వానం మేరకు రాజకీయ నాయకులుతమవ్యక్తిగత పనులున్నప్పటికి తప్పనిసరిగా పాల్గొనవలసిన అవసరం వచ్చింది.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మంజల రామారావు -సుభద్ర ల కూతురు చి ల సౌ మంజు -చి.జమాల్ ల వివాహం స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఆ పెళ్లి వేడుక లో మరియు మామిళ్ళ చిన్న నరసయ్య మనవడు, మామిళ్ల మురళి -కావ్య ల కుమారుడు చి. సిద్ధార్థ్ కు పుట్టువెంట్రుకలు తీసిన సందర్భంగా జరిగిన శుభకార్యంలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, కలకాలం నిండు నూరేళ్లు అన్యోన్య దాంపత్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మేకల మల్లిఖా ర్జున్ రావు, జంగా వెంకటరెడ్డి దంపతులు,చల్ల మల్లయ్య దేరంగుల తిరపయ్య దేరంగుల రామారావు శీలం పుల్లయ్య , జక్కంపూడి వెంకటేశ్వర్లు పాడిబండ ప్రసాదు బాదావత్ నాగరాజు, బండి నాగేశ్వరరావు, మంజుల వెంకన్న మంజుల నరసమ్మ, మంజుల భాస్కరరావు, తురక బిక్షం నరసింగుల పుల్లయ్య, రాయల నాగ శంకర్, వెంకన్న, సతీష్,రాయల ఉపేందర్, గొడుగు రమేష్, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు





# చిన్నారి ఉజ్వల్ నాయక్ ని ఆశీర్వధించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 15**

ఆదివారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29 వ వార్డు కి చెందిన బోడ సుందర్ చంద్రకళ దంపతుల కుమారుడు కోడలు బోడ నవీన్ సంధ్యాల కుమారుడు ఉజ్వల్ నాయక్ అన్నప్రాసన వేడుక వరంగల్ క్రాస్ రోడ్ లో వారి స్వగృహం లో జరగగా వెళ్లి చిన్నారి ఉజ్వల్ నాయక్ ని నిండునూరేళ్ళు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారితో పాటు ఈ కార్యక్రమం లో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేషి రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస యాదవ్, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 15. నేషనలిస్ట్ వాయిస్**

శంషాబాద్ పట్టణంలోని కుమ్మరి బస్తీలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ 11 వ వార్షికోత్సవ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు రాపోలు కృష్ణకుమారి. రాపోలు పెంటయ్య ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవ ఉత్సవాలను గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుడల వెంకటేష్ గౌడ్. మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా. మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. పెద్ద షాపూర్ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్. మాజీ కౌన్సిలర్ అజయ్. విట్టల్ నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .



# ఇంద్రమ్మ ఇల్లు ను ప్రారంభించిన సర్పంచ్

**దండేపల్లి మార్చ్-15(నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహ ప్రారంభోత్సవం దండేపల్లి మండలం రెబ్బన్ పల్లి గ్రామంలో బత్తుల లక్ష్మి ఇంటిని ఆదివారం ప్రారంభించిన సర్పంచ్ కందుల కళ్యాణి అశోక్ ఉపసర్పంచ్ ఊరటి వినోద్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు, ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు గ్రామప్రజలందరు ఋణపడి ఉంటారని అన్నారు ఈకార్యక్రమం మాజీ సర్పంచ్ కొట్టే సత్తయ్య నాయకులు చుంచు మల్లేష్ ఒడ్డే ప్రభాకర్ రాగుల బాపు బత్తుల సత్తయ్య తదితరులు



# శాస్త్రి నగర్ పోచమ్మ బోనాలలో పాల్గొన్న

## - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్ మార్చి-15నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో  పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమానికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





# ఖమ్మం వనమా వాసు ఇంట్లో అల్పాహార విందుకు హాజరైన నందమూరి సుహాసిని

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 15**

వేంసూర్ మండలంలో అన్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనుటకు వెల్లుచూ  మార్గ మధ్యలో ఖమ్మం నగరం లో వనమా వాస్  ఇంట్లో భోజనం చేసిన తెలుగు దేశం పార్టీ తెలంగాణ అగ్ర నాయకురాలు నందమూరి సుహాసిని. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, చుండూరు రాజ రాజేశ్వరి, నాగార్జున శ్రీనివాస్, గడిపూడి వెంకటేశ్వర రావు, రాయల కోటేశ్వరరావు, నామా ఉపేందర్, పెమ్మసాని హరీష్, అశోక్, కర్నాటి అశ్వినీ కుమార్, నల్లమోతు సత్యనారాయణ, కామినేని శ్రీనివాస్ మల్లెంపాటి లహరిన్



# బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో ఘనంగా కాన్సిరాం జయంతి

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్సీరామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్.

ఈరోజు అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం 92వ జయంతి నీ ఏర్పాటుచేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.  ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ,   దేశంలో బహుజనులకు  ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్యుడు అయితే..... తరువాతి తరంలో కాన్షిరాం బాటలు వేశారని, అదే బాటలో ఎస్సీ. ఎస్టీ. బీసీ లు నడవాలని, అలా నడవాలంటే మనమంతా ఏకం కావాలని,  ఇప్పటికీ రెండు మూడు కులాలు రాజ్యమేలుతుంటే 120 కులాలు మాత్రం ఊడిగం చేస్తున్నాయని, దాని నుండి బయట పడాలంటే,అంబేద్కర్ కాన్సిరాం బాటలో నడిచి రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని కొద్దిమంది నీడ నుండి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు బయటకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు డా" సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, గట్టయ్య, కొత్త గొల్ల శంకర్ తదితరులు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డా" సతీష్ యాదవ్ తో పాటు బీసీ ఎస్సీ ఎస్టీ జాబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, గట్టయ్య, కురుమన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, జి.టి శ్యామ్, టౌన్ అధ్యక్షుడు రాజనగరం రామస్వామి, బలరాం, శివ, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ముగిసిన శిక్షణ తరగతులు!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి!!**



వనపర్తి జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లి శివారు ప్రైవేటు మండపంలో బీజేపీ వనపర్తి జిల్లా లోని వనపర్తి పట్టణం, వనపర్తి రూరల్, గోపాల్పేట మండలాల శిక్షణ శిబిరాలు తేదీ 14.03.2026 శనివారం సాయంకాలం 4:00 గంటలకు ప్రారంభించుకొని తేదీ 15.04. 2026 సాయంత్రం 4:00 గంటలకు 24 గంటల పాటు మండల శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగింది.!! శనివారం సాయంత్రం బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు శ్రీమతి సుమిత్రమ్మ ప్రశిక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు  బీజేపీ జెండా ఆవిష్కరించగా ఆవిష్కరించినా  అనంతరం మూడు కాలాంశాలలో సైద్ధాంతిక భూమిక, బిజెపి చరిత్ర వికాసం, బీజేపీ కార్య పద్ధతి సెషన్లు  పూర్తిచేసుకుని శిక్షణలో పాల్గొన్న జిల్లా మండల రాష్ట్ర నాయకులు వేదిక దగ్గరనే రాత్రి బస చేయడం జరిగింది. ఈరోజు ఉదయం ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం  మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ ఆదేశం మేరకు జాతీయస్థాయి నుండి పోలింగ్ బూత్ స్థాయి వరకు ప్రతి రెండేళ్లకు ఒకసారి శిక్షణా శిబిరాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు వనపర్తి జిల్లాలోని మూడు మండలాల శిక్షణ శిబిరాలు నడుస్తున్నాయని కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతం స్థానిక సమస్యలపై ఆందోళన కార్యక్రమాల నిర్వహణ తదితరాలపై పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈరోజు నాలుగు కాలాంశాలు బిజెపి పార్టీ విస్తరణ పోలింగ్ బూత్ లో చేయాల్సిన కార్యక్రమాలు సోషల్ మీడియా ఏఐ నమో యాప్ అంత్యోదయ స్ఫూర్తి ద్వారా కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై  శిక్షణ ఇవ్వడం జరుగుతుందని  స్థానిక సమస్యలపై  రాబోయే కాలంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించాలని తెలియజేయడం  తదనంతరం సమారోప్ ద్వారా శిక్షణ శిబిరాన్ని ముగించడం జరిగిందని తెలియజేశారు.  శిక్షణ తరగతులలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ప్రశిక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సబ్బిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం కేతూరి బుడ్డన్న జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన కౌన్సిలర్లు విజయసాగర్ శ్రీమతి నిర్మల నారాయణ పి అలివేలమ్మ జి కవిత సుగురు లక్ష్మి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ రాజశేఖర్ గౌడ్, తిరుపతిరెడ్డి జిల్లా పదాధికారులు బండారు కుమారస్వామి శ్రీమతి పద్మమ్మ వాసెట్టి శ్రీనివాసులు మని వర్ధన్ సాగర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరవింద్ రెడ్డి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు  గంధం ప్రవీణ్ కదిరే మధు అరవింద్ నవీన్ సుదర్శన్ రామన్ గౌడ్ నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.




# రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్ మార్చి-15 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీకి వరకు నూతనంగా ఒక కోటి ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఆదివారం చింతకుంట విజయ రమణారావు పరిశీలించడం జరిగింది. బీటీ రోడ్డు నిర్మాణ పనులను మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డు విషయం ఎమ్మెల్యే స్థానిక కౌన్సిలర్ చింతల రాజు తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బీటీ రోడ్డును పరిశీలించి ఆ ప్రమాదకరంగా ఉన్న అటువంటి రోడ్డును సరి అయిన క్రమంలో నిర్మించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పాల ప్రకాష్ రావు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్  ఊట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్ దాన్నాయక్ దామోదర్, గాదాసు రవి, వేగోళం అబ్బయ్య గౌడ్, ఈర్ల శేఖర్ చిలుక రాజేశం, బత్తుల దామోదర్,అసంపల్లి కనకయ్య బోదాస్ పోచయ్య, పర్వతం దేవయ్య, చెన్నూరు రవి, పల్లె వంశీ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..





# పెద్దపల్లిలో రైస్ మిల్లర్ల అవినీతి వెలుగులోకి వచ్చింది

**పెద్దపల్లి జిల్లా, మార్చి 15 (నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి):**

పెద్దపల్లిలోని రైస్ మిల్లర్లలో అత్యంత ఘోర అవినీతి వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వానికి కట్టాల్సిన కష్టం మిల్లింగ్ రైస్ కొంతమంది మిల్లర్లు బ్లాక్ మార్కెట్లో అమ్ముతూ, తమ మిల్లర్లు ద్వారా ప్రభుత్వానికి అప్పగించాల్సిన రైస్‌ను మాయం చేస్తున్నారు.ఇంతకుముందు జిల్లాలో మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, బూడిద మాఫియా వంటి అవినీతి వ్యవహారాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు రైస్ మాఫియా కోట్ల రూపాయల వ్యాపారాన్ని నడిపిస్తూ ప్రభుత్వానికి కళ్ళ గంతలు చూపుతూ, స్వంత లాభానికి వ్యవహరిస్తోంది. చింతల వారి ధాన్యానికి 67 కేజీల రైస్ బియ్యంను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సిన కష్టం మిల్లర్లుగా గుర్తించబడింది.జిల్లాలోని 143 మిల్లర్లలో 97 వేల కేజీ రైస్ ఇంకా ప్రభుత్వానికి రాలేదు. దీనికి సంబంధించిన విలువ 493 కోట్ల 90 వేల రూపాయలు అని అధికారులు వెల్లడించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ బకాయిలను చెల్లించక, లగ్జరీ జీవితం గడుపుతూ, తమ లాభాలను పెంచుతూ కొనసాగుతున్నారు. గతంలో ప్రభుత్వ అధికారులు మిల్లర్లతో సెటిల్మెంట్ కోసం మాట్లాడి సమయం ఇచ్చారు. అయితే, మిల్లర్లు వినకపోవడంతో కొన్ని చోట్ల రాజకీయ నాయకుల బెదిరింపులకు కూడా పాల్పడ్డారని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతానికి పరిస్థితులు పూర్తిగా తిరిగి మారింది. రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకపోతే, కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా అమలు చేయబడతాయని అధికారులు హెచ్చరించారు. మిల్లర్ల అవినీతి, ప్రభుత్వ బకాయిల దొంగతనాలు పూర్తిగా బయటకు వచ్చాయి.ప్రాంతీయ అధికారులు, పర్యవేక్షణ అధికారులు నిరంతరం మిల్లర్లను తనిఖీ చేస్తూ, రైస్ మాఫియా వ్యాపారం ఎటువంటి మోస, అక్రమ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా కఠినమైన చర్యలకు సిద్ధంగా ఉన్నారు. రైతులు, సామాజిక వర్గాల సంక్షేమం, ప్రభుత్వ రిజర్వుల రక్షణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు



స్పష్టం చేశారు.ఎఅఇప్పటివరకు అవినీతిపరులుగా వ్యవహరిస్తున్న మిల్లర్లకు కఠినమైన చర్యలు తప్పవు. ప్రభుత్వానికి కట్టాల్సిన బకాయిలు చెల్లించకపోతే, చట్టపరమైన చర్యలు, జైలుశిక్షల వరకూ, వేగంగా అమలు చేయబడతాయి.

# గర్రెపల్లిలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం

**సుల్తానాబాద్ మార్చి 15 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలంగర్రెపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్లకు  నిత్యవసర సరుకులు పంపిణీ చేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పెద్దపెల్లి ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి సర్పంచ్ వీరగోని రమేష్ ఉప సర్పంచ్ బోగిరి నవీన్  పంచాయతీ కార్యదర్శి కొండ శ్రీధర్ కారోబార్ వెంకటేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం - సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం కేంద్రంలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బంది చేసిన సేవలను అభినందిస్తూ వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి,ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో వారు ఎంతో కష్టపడుతున్నారని కొనియాడారు.ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేయడానికి పంచాయతీ సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయడం అభినందనీయం అని తెలిపారు.భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఇలాగే కృషి చేయాలని సూచించారు.పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి సన్మానం చేయడం వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు.అలాగే పంచాయతీ కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్,పంచాయతీ సభ్యులు అందరూ సహకరిస్తూ ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ చేరవేయడానికి పంచాయతీ సిబ్బంది నిరంతరం



శ్రమిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు.గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానించి,వారి సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమం గ్రామంలో మంచి స్ఫూర్తిని కలిగించి,గ్రామాభివృద్ధి పట్ల అందరిలో మరింత ఉత్సాహాన్ని పెంచింది. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది కలిసి పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# రహదారులపై విచ్చలవిడిగా పందులను వదిలినట్లయితే సంబంధిత వ్యక్తులపై పురపాలక చట్టాల ప్రకారం కఠిన చర్యలు

## తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించబడతాయని హెచ్చరించిన సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 15**

సిరిసిల్ల పట్టణంలోని పందులు పెంపకానికి గాను పురపాలక సంఘం ద్వారా గతంలో పెద్దూరు ప్రాంతంలో ప్రత్యేకంగా స్థలం కేటాయించబడినది. అలాగే పందుల పెంపకానికి అవసరమైన మౌలిక వసతులు కూడా అక్కడ ఏర్పాటు చేయబడినవి.అయితే కొంతమంది పందుల పెంపకం దారులు తమ పందులను పట్టణంలోని వివిధ కాలనీలు మరియు రహదారులపై విచ్చలవిడిగా వదిలివేయడం జరుగుతున్నది. దీనివల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నదని పట్టణ ప్రజల నుండి పురపాలక సంఘానికి పలుమార్లు ఫిర్యాదులు అందుతున్నాయి.కాబట్టి పందుల పెంపకం దారులు తమ పందులను పట్టణంలోని జనావాస ప్రాంతాల్లో విడిచిపెట్టకుండా జాగ్రత్తలు తీసుకొని, పురపాలక సంఘం కేటాయించిన స్థలంలోనే పెంచుకోవాలని ఈ ద్వారా సూచించడమైనది.లేదంటే పట్టణంలో పందులను విచ్చలవిడిగా వదిలినట్లయితే సంబంధిత వ్యక్తులపై పురపాలక చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించబడతాయని ఈ ద్వారా హెచ్చరించడమైనది.మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల పురపాలక సంఘం.



# చండి యాగానికి పోస్టర్ విడుదల

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

## మార్చి 21 నుంచిమూడు రోజులపాటు ఆధ్యాత్మిక మహోత్సవం భక్తులకు ఆహ్వానం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 15**

ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమమైన చండి యాగం అఖండ హోమాలు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడుదల చేశారు. పోస్టర్ ఆవిష్కరణతో ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత లభించగా, భక్తుల్లో కూడా ఆసక్తి పెరిగింది. సంప్రదాయ హిందూ ఆచార వ్యవస్థకు అనుగుణంగా నిర్వహించనున్న ఈ యాగం ప్రాంతీయంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పే కార్యక్రమంగా మారనుంది.పోస్టర్ విడుదల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సానుకూల ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. చండి యాగం వంటి కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక దిశగా ఆలోచించేలా చేస్తాయని నిర్వాహకులు తెలిపారు.మూడు రోజులపాటు చండి యాగం పోస్టర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మార్చి 21 నుంచి మార్చి 23 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, దేవి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.యాగం జరిగే రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వేద మంత్రోచ్చారణల మధ్య హోమాలు కొనసాగుతాయి. యాగశాలలో భక్తులు కూడా పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నిర్వహించనున్నవి: చండీ హోమంఅఖండ హోమాలుదేవి అర్చనలువేద పారాయణాలుప్రత్యేక పూజలుఈ కార్యక్రమాలు సంప్రదాయ వేద విధానాలకు అనుగుణంగా జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.చండి యాగం ప్రాముఖ్యతహిందూ సంప్రదాయాలలో చండి యాగం అత్యంత పవిత్రమైన యజ్ఞాలలో ఒకటిగా భావించబడుతుంది. దేవి మహాత్మ్యంలో పేర్కొన్న విధంగా దుర్గామాత ఆరాధనకు సంబంధించిన ఈ యాగం సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించే ప్రత్యేక క్రతువుగా గుర్తింపు పొందింది.వేద మంత్రోచ్చారణల మధ్య అగ్నికి సమర్పించే హవన ద్రవ్యాలు పవిత్రతకు సంకేతాలుగా భావించబడతాయి. భక్తుల విశ్వాసం ప్రకారం ఈ యాగం ద్వారా ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందని భావిస్తారు.చండి యాగం నిర్వహణలో ప్రధానంగా దేవి మహాత్మ్య పారాయణం, హోమాలు, ప్రత్యేక అర్చనలు జరుగుతాయి. వేద సంప్రదాయాలను అనుసరించి పండితులు ఈ క్రతువులను నిర్వహిస్తారు.వేద పండితుల ఆధ్వర్యంలో యాగంఈ యాగాన్ని అనుభవజ్ఞులైన వేద పండితులు నిర్వహించనున్నారు. యాగంలో నిర్వహించే ప్రతి క్రతువు కూడా వేద సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతుంది.మంత్రోచ్చారణలు, హోమాలు, దేవి అర్చనలు అన్నీ కూడా పండితుల మార్గదర్శకత్వంలో జరుగుతాయి. యాగం పవిత్రతను కాపాడేందుకు నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వేద పండితులు యాగంలో పాల్గొనే భక్తులకు ఆధ్యాత్మిక భావనలను కూడా వివరిస్తారని నిర్వాహకులు తెలిపారు. భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లుచండి యాగం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.యాగశాల నిర్మాణం, భక్తులకు కూర్చునే సదుపాయం, తాగునీటి ఏర్పాటు, ప్రసాదాల పంపిణీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహణ బృందాలు పనిచేస్తున్నాయి. యాగశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా నిర్వహించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు.అలాగే యాగశాలను సంప్రదాయ అలంకరణలతో తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. పూలతో అలంకరించిన యాగశాల, మంగళ వాద్యాలతో ఆధ్యాత్మిక వాతావరణం సృష్టించనున్నారు. సమాజ శ్రేయస్సు కోసం యాగంచండి యాగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామూహిక శ్రేయస్సు కోసం నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు.ప్రజల్లో శాంతి, ఆరోగ్యం, సుభిక్షం నెలకొనేందుకు ప్రార్థనలు చేయడం ఈ యాగాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.ప్రజల్లో పెరుగుతున్న ఆధ్యాత్మిక ఆసక్తిఇటీవలి కాలంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.వేగవంతమైన జీవనశైలిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసుకు ప్రశాంతతను అందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.చండి యాగం వంటి కార్యక్రమాలు ప్రజలను సానుకూల దిశగా ఆలోచించేలా చేస్తాయని పండితులు చెబుతున్నారు.సంప్రదాయాల పరిరక్షణకు వేదికభారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు





ముఖ్య పాత్ర పోషిస్తాయి.వేద సంప్రదాయాలు వేల సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. చండి యాగం కూడా ఆ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు యువతలో కూడా ఆధ్యాత్మిక అవగాహన పెంచుతాయని భావిస్తున్నారు.భక్తులకు ఆహ్వానంఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు భక్తులను ఆహ్వానించారు. ఆధ్యాత్మిక అనుభూతిని అందించే ఈ యాగంలో వి ఆర్ కే పాల్గొని ఆశీర్వాదాలు పొందాలని కోరుతున్నారు.సామూహిక ప్రార్థనల ద్వారా సమాజంలో శాంతి, సుభిక్షం నెలకొనేందుకు ప్రార్థనలు చేయనున్నట్లు తెలిపారు.స్పోర్ట్స్ హబ్, రెడ్ హిల్స్ ఎదురుగా, వై ఎస్ ఆర్ కాలనీ రోడ్, ఖమ్మంఖమ్మం జిల్లాలో ఆధ్యాత్మిక వేడుకఖమ్మం జిల్లాలో ఖమ్మం లో నిర్వహించనున్న ఈ చండి యాగం ప్రాంతీయంగా ఒక ఆధ్యాత్మిక వేడుకగా మారే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యే అవకాశముందని అంచనా వేస్తున్నారు.పోస్టర్ విడుదలతో ఈ కార్యక్రమానికి మరింత ప్రచారం లభించింది.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోస్టర్ విడుదలఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించనున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆధ్యాత్మికత సమాజానికి మార్గదర్శకంఆధ్యాత్మిక కార్యక్రమాలు వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా మార్గదర్శకంగా ఉంటాయి. భక్తి, విశ్వాసం, సంప్రదాయాల ద్వారా సమాజంలో ఐక్యత పెంపొందుతుందని పండితులు పేర్కొన్నారు.చండి యాగం వంటి కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల ఆలోచనలను పెంపొందించడంలో సహాయపడతాయని అభిప్రాయపడ్డారు.ముగింపుఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే చండి యాగం అఖండ హోమాలు కార్యక్రమం ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించేందుకు వి ఆర్ కే ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడుదల చేయడం ద్వారా కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత లభించింది.మూడు రోజులపాటు వేద సంప్రదాయాల ప్రకారం జరిగే ఈ యాగం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుంది. సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రజల్లో భక్తి, విశ్వాసం, ఐక్యతను పెంపొందించే వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పంచాయతీ సిబ్బందికి గ్లౌజ్ లు మాస్క్ లు పంపిణీ చేసిన గాలిప్ పాషా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 15**

ఆదివారం కొనిజర్ల మండలం అమ్మపాలెం గ్రామ పంచాయితీ సిబ్బందికి యూనిఫామ్ కీ ,గ్లౌజ్ మాస్క్ పంచాయతీ సిబ్బందికి ,సర్పంచ్ గాలిబి పాషా ఉప సర్పంచ్ త్రివేణి ,వార్డు మెంబర్లు, చేతుల మీదుగా, ఈ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం జరిగినది ,ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బానోత్ లాలమ్మ , తేజావత్ రమేష్ ,అనూష , పొట్లపల్లి నాగేంద్ర ,నాగేశ్వరరావు గోపి, పంచాయతీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

## ఎంపీ చామలకి వినతిపత్రం అందజేసిన టీజేఏ జిల్లా అధ్యక్షులు షానూర్

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 15**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పలు సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని అని అడిగిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ప్రజా పాలన ప్రభుత్వం మీకు పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు.



# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలక వర్గానికి ఘన సన్మానం

**సుల్తానాబాద్, మార్చి-15 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత తో పాటు పదిహేను మంది కౌన్సిలర్లు, ఓదల మల్లన్న దేవాలయ డైరెక్టర్ సామల యమున హరికృష్ణ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కొరకు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే మరిన్ని సమస్యలపై దృష్టి సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఐల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, జిల్లా వాకర్స్ ఇంటర్నేషనల్ మూడు వందల నాలుగు జోనల్ చైర్ పర్సన్ చొప్పరి సుమన్, సలహాదారుడు మదరబోయిన రాజేంద్రప్రసాద్, కోశాధికారి సుంక వేణు, కొమురవెల్లి భాస్కర్, ప్రకాష్ రావు పెద్దన్న వాకర్ సభ్యులు ఉల్లంగుల శ్రీనివాస్, దూడం లింగమూర్తి, సుధాకర్, ఎల్లయ్య, జాన్వి శ్రీనివాస్, కామణి శ్రీకాంత్, ఎలగందుల మల్లేశం, కొలిపాక రవీందర్, బూడిద స్వామి, మద్దెల కొమురయ్య, సిరిపురం రమేష్, బిక్షపతి, కాసిం, అడ్వకేట్ ఆవుల శివకృష్ణ, కామణి వెంకటేశం, బైరగోని ప్రభాకర్, ఆరెపల్లి రాజు, పేద శంకర్, సన్నీ, పోడేటి వెంకటేష్, ప్రభాకర్, సంతోష్, కట్ల రాజమౌళి, రామకృష్ణ, అంతటి సంతోష్, అమిరి శెట్టి తిరుపతి, దర్శనాల రామచంద్రం, సాదుల సుగుణాకర్, సీనియర్ క్రీడాకారుడు ఎండి ముస్తఫా రాఘవులు, శ్రీనివాస్, పెండోట శ్రీనివాస్, వాకర్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లెవెల్ ఎంబి గార్డెన్ నందు కరాటే పోటీలు నిర్వహించారు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న తుమ్మల యుగంధర్ యరగర్ల హనుమంతు రావు







**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 15**

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లెవెల్ షోటోకన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 అఫ్ఫిలేట్ టు టైగర్ శోతోకన్ కరాటే ఇంటర్నేషనల్ ఇండియా నెంబర్ రిజిస్టర్ బై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంప్లాయ్ అసోసియేషన్ ఆర్గనైజ్డ్ బై వినోద్ కరాటే అకాడమీ చీఫ్ గెస్ట్ తుమ్మల యుగంధర్, తెలంగాణ స్టేట్ కాంగ్రెస్ పార్టీ లీడర్ , టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ సీజన్ చింతమల్ల వినోద్ బ్లాక్ బెల్ట్ వి దన్ ప్రెసిడెంట్ అండ్ టెక్నికల్ డైరెక్టర్ టాకిల్ ఇండియా చీఫ్ , చీఫ్ రిఫర్, జడ్జి సీజన్ గోపతి సైదులు బ్లాక్ బెల్ట్ వడం చీఫ్ ఇన్స్టక్టర్ & ఆఫ్ అబ్సెసివ్, టీఎస్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం త్రీ టౌన్ మోహన్ బాబు ఈ కార్యక్రమాన్ని ఖమ్మం ఎంబి గార్డెన్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు కరాటే పోటీలు కుముతి, స్పారింగ్,... ఈ కార్యక్రమంలో తదితరులు మాస్టర్స్ మరియు పిల్లల్ని నేర్పించబడ్డ కరాటే మాస్టర్లు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు,ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, ఖమ్మం టౌన్అధ్యక్షులు ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన పోలికేపహాడ్ సర్పంచ్!!

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పోలికేపహాడ్ ఇండిపెండెంట్ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు!!

### కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

గోపాల్పేట మండలం పోలికేపహాడ్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ బగారయ్య , ఉప సర్పంచ్ జపన్న , వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 60 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పోలికేపహాడ్ గ్రామ వద్ద ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పోలికేపహాడ్ సర్పంచ్ మాట్లాడుతూ పోలికేపహాడ్ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారయ్య ఉపసర్పంచ్ జంపన్నతో పాటు గోపాల్ పేట మండల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంచరామి గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సుల్తానాబాద్ మార్చి-15 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలో పోచమ్మ బోనాలు గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ బోనాలతో ఆలయానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.పోచమ్మ తల్లిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..






# మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 15.**

26/11 ముంబై ఉగ్రదాడుల్లో అపరిమిత సాహసం,అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించి,తన ప్రాణాలను దేశ రక్షణ కోసం అర్పించిన మహానీయుడు మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జయంతి సందర్భంగా సూరం సుధాకర్ రెడ్డి మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ ఫోటో కీ పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎదిరించి,దేశం కోసం చివరి శ్వాస వరకు పోరాడి దేశ ప్రజలను రక్షించేందుకు ఆయన చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆదివారం ఆయన జయంతిని పురస్కరించుకుని,దేశం గర్వించదగిన ఈ ధీరుడిని స్మరించుకోవాల్సిన సమయం ఇది.దేశభక్తి అంటే ఏమిటో, నిజమైన వీరత్వం ఎలా ఉంటుందో, అసలైన నాయకత్వం అంటే ఏమిటో తన జీవితంతో చూపించిన మహానుభావుడిని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను మనందరం గౌరవించాలని,మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ అమరహుతిని,దేశం కోసం ఆయన చేసిన త్యాగాన్ని శాశ్వతంగా మన మనసుల్లో నిలుపుకుందామనీ సుధాకర్ రెడ్డి అన్నారు.



# మూల్యాంకనం ఖచ్చితంగా నిర్వహించాలి

### మూల్యాంకన సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

### డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

**వరంగల్/నెక్కొండ 15 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా పట్టణ కేంద్రంలోని లాల్ బహదూర్ జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంప్ లో మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. తొలి రోజు వరంగల్, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు చెందిన ఇంగ్లీష్, గణితం, సివిక్స్, తెలుగు, హిందీ 5 సబ్జెక్టుల మూల్యాంకన సిబ్బంది చేరారు. ఎల్బీ కళాశాల ఆడిటోరియంలో సిబ్బంది శిక్షణను ప్రారంభించిన సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్, మూల్యాంకన సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూల్యాంకనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి తెలియజేసారు. ప్రతీ రోజు ఒక ఎగ్జామినర్ 30 పేపర్లు మూల్యాంకనం చేయాలని, ఛీఫ్ ఎగ్జామినర్, విషయ నిపుణులు మూల్యాంకనమును పర్యవేక్షించాలని అన్నారు. మూల్యాంకన కేంద్రంలో సెల్ ఫోన్ల వినియోగం నిషేధించబడిందని కావున ఛీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో సిబ్బంది నియామకం, బెంచీల ఏర్పాట్లు, గాలి, నీరు తదితర అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలకులు రాజన్న మాట్లాడుతూ ఈ నెల 18 నుండి రెండవ దశ, 20 నుండి మూడవ దశ మూల్యాంకనంలో వివిధ సబ్జెక్టుల మూల్యాంకనం జరుగుతుందని తెలిపారు. మూల్యాంకనములో బోర్డు నిబంధనల మేరకు ఎటువంటి తప్పిదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ క్యాడర్ల మూల్యాంకన అధికారులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, 15 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వార్డు మెంబెర్ ఇమ్రాన్ ఖాన్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ యూసుబ్ అలీ సలామ్ సార్, మాజీ సర్పంచ్ ఆనంగళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,అంతటి రాజు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, పంబాల శివకుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల నాగరాజ్, కొల్లోజు విశ్వనాథ్ చారి, మైనారిటీ నాయకులు గాళ్ళేబ్, జహంగిర్, ఎండి హమీద్, ఎండి రఫిక్, సర్వర్, ఖలీల్, సలీమ్ తదితర ముస్లిం సోదరులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



# పారిశుధ్య కార్మికులకు సామాగ్రి పంపిణి

### - సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 15.**

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీకీ చెందిన పారిశుధ్య కార్మికులకు కావలసిన సామాగ్రిని సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆదివారం అందజేశారు.జగ్గుతండా గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ఈ సందర్బంగా సర్పంచ్,ఉపసర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.అలాగే పంచాయతీ సిబ్బంది అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మక్కల దుర్గారావు,వైద్య సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టిప్పర్ పట్టివేత

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్న్యూస్**



అక్రమంగా మొర్రం తరలిస్తున్న టిప్పర్ ను శనివారం రాత్రి సమయంలో కృష్ణ పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఖాన్ దొడ్డి గ్రామంలో రాత్రిలో పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతుండగా టీఎస్ 08 యుబి 5586 నెంబర్ గల టిప్పర్ అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆపీ తనిఖీ చేశారు.ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మొర్రం తరలిస్తుండగా టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ ఓనర్ వేంకటేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# శవం లభ్యం

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్న్యూస్**

మండలంలోని కృష్ణ బ్రిడ్జి దగ్గర ఆదివారం మగ శవం లభ్యమైనట్లు ఎస్సై నవీద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 6:30 గంటల సమయంలో బ్రిడ్జి దగ్గర మగ శవం పడి ఉన్నట్లు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి నల్లి నాగప్ప తండ్రి నర్సిములు (45) జక్లేర్ వాసిగి గుర్తించి రెండు రోజుల క్రితం మాగనూర్ లో స్పృహ కోల్పోయి పడటంతో స్థానిక పోలీస్ కానిస్టేబుల్ ఆహారం అందించి స్పృహ తప్పించారు మృతిడి సోదరుడు నల్లి కూర్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

# మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి కీ ఘన నివాళులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 15.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలమ్మపాడు గ్రామానికి చెందిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం జరిగిన ఆమె దశదినకర్మల కార్యక్రమాలకు బయ్యారం మాజీ సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పినట్లు ఆదివారం తెలిపారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయలక్ష్మి గారు ప్రజల పట్ల అపారమైన ప్రేమతో సేవలందించిన నాయకురాలని,ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ఎప్పుడూ ముందుండి పరిష్కరించడానికి కృషి చేసేవారని గుర్తు చేసుకున్నారు.ఆమె మృతి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చెర్మన్ గాడిపల్లి కవిత,రైతు బంధు సభ్యుల రాంరెడ్డి గోపాలరెడ్డి, గోనెల గాంధీ,చింతలపూడి వెంకన్న, శేఖర్,మడత వెంకట్ గౌడ్,చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ను సన్మానించిన జనసేన నాయకులు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మార్చి14)**

అక్షయ ఫౌండేషన్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో స్థానిక వై కన్వెన్షన్ హాల్ లో పోటీ పరీక్షలు కు సిద్ధమయ్యే విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబరిచిన వంద మందికి ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణానికి విచ్చేసిన సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి వి లక్ష్మీనారాయణ ను ఆదివారం జనసేన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలగందుల అజయ్, బండి రమాదేవి, పర్రె సంతోష్ కుమార్, మ్యాడారపు మారుతి, భవేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా బిజెపి కార్యదర్శిగా మల్లేష్ యాదవ్ నియామకం

## కార్యకర్త స్థాయి నుండి అంచలంచలుగా ఎదిగిన మల్లేష్ యాదవ్

**శంషాబాద్. మార్చ్ 15. నేషనలిస్ట్ వాయిస్**



భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన పొన్న మోని మల్లేష్ యాదవ్ నియమితులయ్యారు . రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రేమావతి పేటకు చెందిన మల్లేష్ యాదవ్ భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి అంకితభావంతో పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగారు . మొదటినుండి నిస్వార్ధంగా పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తూ అధిష్టాన వర్గం దృష్టిని ఆకర్షించారు. కష్టపడి పని చేసే తత్వం ఉన్న మల్లేష్ యాదవ్ అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా కార్యదర్శి స్థాయికి వచ్చారు. మృదుస్వభావి స్నేహానికి గుర్తింపునిచ్చే మల్లేష్ యాదవ్ కు జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై అపారమైన నమ్మకంతో అధిష్టాన వర్గం అందించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీని పటిష్టం చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బిజెపి చీఫ్ రామచంద్రరావు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పంతంగి రాజభూపాల్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల సంక్షేమం కోసం దేశ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తానని వివరించారు. పేద ప్రజల కోసం సమాజ అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన వారందరికీ అందజేయడంలో తన వంతు కృషి చేస్తానని పొన్నమోని మల్లేష్ యాదవ్ స్పష్టం చేశారు.

# రోడ్లపైకి వరదలా మురుగునీరు





-డ్రైనేజీ నీటి దుర్వసనతో ప్రజలు ఇబ్బందులు.

-జనవాసాలు లేని చోట డ్రైనేజీ నిర్మిస్తున్న వైనం.

-పాలకవర్గంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు.

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 15.**

పేరు గొప్ప..ఊరు దిబ్బ..అన్న చందంగా తయారైయ్యింది బయ్యారం మేజర్ గ్రామపంచాయతిలో పరిస్థితి.పారిశుద్ధ్యంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ముందంజలో ఉందని ప్రగల్బాలు పలికే పాలకవర్గం ఆచరణలో మాత్రం విఫలమ వుతున్నారనీ బిఆర్ఎస్ నాయకురాలు కల్పన సునీల్ నాయక్ విమర్శించారు.బయ్యారం మేజర్ గ్రామపంచాయతి పరిధిలో ఉన్న వివిధ వార్డులలో సైడు డ్రైనేజి,రోడ్ల మరమ్మతుల గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో ఆదివారం పర్యటించారు.13 వార్డులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు.రోడ్లపైకి చేరిన డ్రైనేజీ నీటితో దుర్వసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలు కాలనిల్లో డ్రైనేజీ లేక పట్టించుకోవాల్సిన పాలకవర్గం కూడా నామ మాత్రపు పనులు చేపడుతూ మమ అనిపిస్తున్నారు.అందుకు నిదర్శనమే సీసీ రోడ్లపైకీ డ్రైనేజీ నీరు చేరిన పరిస్థితి.మురికి నీళ్లలోనే రోడ్డు దాటాల్సిన పరిస్థితి కనిపిస్తుంది.ఆ ప్రాంతంలో ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు అధికంగా ఉండటంతో ఆ ప్రాంత వాసులు రోగాలు బారిన పడే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికైనా డ్రైనేజీ వ్యవస్థపై శాశ్వత పరిష్కార మార్గాల దిశగా పంచాయతీ అధికారులు పనిచేసి డ్రైనేజీ పారుదల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని,జన నివాసాలు లేని చోట నిర్మించే డ్రైనేజీ 13వ వార్డులో కట్టాలని బిఆర్ఎస్ నాయకులు అధికారులను, పాలకవర్గాన్ని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆజ్మీర సునిల్ నాయక్,తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు వీరభద్రం అదిదెల,సంపత్ యాదవ్ నీలారపు, రచ్చ చంద్రమౌళి,కీర్తి ఉదయ్,సాగర్ నాయుడు మేడి తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల గ్యాస్ పై అనుమానాలు కామేపల్లిలో డి ఎస్సీ కోడ్ కాల్స్ లబ్ధిదారులకు గ్యాస్ అందలేదన్న ఆరోపణలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 15**



వినియోదారుల అమాయకత్వాన్ని ఆసరా గా చేసుకొని కామేపల్లి మండలంలో సాయి తిరుమల గ్యాస్ ఏజెన్సీ డీఎస్సీ కోడ్ చెప్పమని కస్టమర్లకు ఫోన్ చేసి గ్యాస్ బుక్ చేసినట్లు డెలివరీ అయినట్లు మెసేజ్లు వస్తున్నాయి డీఎస్సీ కోడ్ చెప్పేవరకు పలుమార్లు ఫోన్ చేస్తున్నారు ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా మహిళలకు గ్యాస్ కనెక్షన్లు జారీ చేయగా కామేపల్లి మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న సుమారు 300 మంది అర్హులకు అందలేదని ఆరోపణలున్నాయి దరఖాస్తు ఇచ్చి నాలుగేళ్లు మూడేళ్లు రెండేళ్లు అయినా ఎల్పిజి గ్యాస్ లబ్ధిదారుల ఐడి వచ్చి ఉన్నప్పటికీ ఏజెన్సీ నిర్వాహకులు ఇతరులకు సిలిండర్లు ఇస్తున్నారని మద్దులపల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు జాలే శ్రీను యాదవ్ తదితరులు ఆరోపించారు గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులను గ్యాస్ లబ్ధిదారులు పలుమార్లు అడిగిన స్పందన లేదు గ్యాస్ లబ్ధిదారుల పేర్ల కనెక్షన్లు జారీ అయినట్లు ఎల్పిజి ఐడి కూడా రికార్డులో ఉన్నా లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ (ఉచిత గ్యాస్ లు ) ఇవ్వలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. మాకు గ్యాస్ ఇవ్వకుండా మాకు వచ్చినటువంటి గ్యాస్ ఎవరికి సరఫరా చేస్తున్నారో లబ్ధిదారులకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపైన గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల పైన గ్యాస్ సంబంధించిన అధికారులు జిల్లా సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించి లబ్ధిదారులకు గ్యాస్ ఇప్పించాలని కోరుతున్నాము లబ్ధిదారులు గ్యాస్ కొందాము అని వేరే ఏజెన్సీలు సంప్రదించినప్పటికీ మీకు ఆల్రెడీ ఉచిత గ్యాస్ కనెక్షన్ ఉన్నదని లబ్ధిదారులు తెలిసి ఆశ్చర్యపోతున్నారు అవకతవకలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై అధికారులు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాను

# కల్వరాల గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్సిసి రోడ్ల పనులు ప్రారంభం

## జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహా

## మంత్రి జూపల్లి సహకారంతో అభివృద్ధి పథంలో కల్వరాల గ్రామంలో అభివృద్ధి పనులు

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుంచి మంజూరు అయినా సిసి రోడ్ పనులను లిజిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, గ్రామ సర్పంచ్ బండారి రాముడు, ఉప సర్పంచ్ తడకల రంగమ్మ లి ప్రారంభించారు.మంత్రి జూపల్లి నాయకత్వంలో కల్వరాల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రాజయ్య ,వార్డ్ మెంబెర్ సభ్యులు చింతల రవి కుమార్, బందెల శ్రీకాంత్ పోచమోని ఆంజనేయులు గారు,పూరు సాయి ప్రసాద్ , పోచమోని మల్లేష్ గారు, తడకల వెంకటయ్య , అఖిల్ పాషా , భూపని మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికులకు బీమా బాండు అందజేత

## ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో పంచాయతీ సిబ్బందికి సన్మానం చేసిన స్థానిక సర్పంచ్ నరాముల లింగయ్య

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 15**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం పుల్లయ్య గూడెం గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం స్థానిక సర్పంచ్ నర్రాముల రామలింగయ్య బీమా బాండ్లను అందజేశారు. ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితుల్లో కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ బీమా బాండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి,పారిశుద్ధ్య నిర్వహణలో విశేష సేవలు అందిస్తున్న సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# రాయపోల్ లో వైభవంగా ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

**ఇబ్రహీంపట్నం, 15 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగావైభవంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ గ్రామంలో గత మూడు రోజుల నుండి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవం, ఈదమ్మ తల్లికి బోనాల సమర్పణ మొదలైన తదితర కార్యక్రమాలను అంగరంగావైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాసు, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం, ఉపసర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలలే దేశ ప్రగతికి సోపానాలు

## - సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్

**నేషనలిస్ట్ వాయిస్ఆలేరు మండలం మార్చి 15**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం టంగుటూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతి ఒక్కరూ ఉన్నతస్థాయిలో ఉంటూ ఈ దేశానికి సేవ చేస్తున్నారని అందువల్ల గ్రామంలోని విద్యార్థులని తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ అన్నారు. టంగుటూరు గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలకి విద్యార్థులని పంపిస్తున్న తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులని గ్రామంలోని పాఠశాలకి పంపాలని పాఠశాల, విద్యార్థుల మౌలిక వసతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పాఠశాల, విద్యార్థుల ప్రగతి కోసం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిదంగా గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇదే విధమైన శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్. ప్రధానోపాధ్యాయురాలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్. కే. లఫా జకాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లు పంపిణి

## - 52 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ...

## - ట్రస్ట్ నిర్వాహకులు లాల్ మహ్మమ్మద్ ను అభినందించిన పలువురు పెద్దలు






**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 15, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం,సారపాకలోని అనొద్ స్కూల్ ప్రాంగణంలో ఎస్.కె.లఫా జకాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 52 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ , ఉప సర్పంచ్ కన్నిదారి రమేష్ , సారపాక హదీ× టౌన్ బ్రాంచ్ మేనేజర్ మీ రాజేష్ హాజరయ్యారు. ట్రాన్స్‌పోర్ట్ సుభాని , ఇటుకల వలి చేతుల మీదుగా పేద కుటుంబాలకు రంజాన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పండుగ సందర్భాల్లో పేదలకు సహాయం చేయడం ఎంతో పవిత్రమైనది అని తెలిపారు. ప్రతి కుటుంబానికి సుమారు ₹1250 విలువైన 20 రకాల పండుగ సామాగ్రితో కూడిన రంజాన్ కిట్‌లను అందించడం ద్వారా పేద కుటుంబాలు కూడా ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, సమానత్వం మరియు సహోదర భావాన్ని పెంపొందిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం నిర్వాహకులను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో జకాత్ ట్రస్ట్ సభ్యులు మరియు ఐటీసీ పీఎస్‌పీడీ ఉద్యోగులు లాల్ మెహమూద్, రజాక్, మహమూద్ అలీ, నషీర్, సాబీర్, అజీమ్, బషారత్, నాగూర్ వలి మరియు స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ హాఫిజ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్లకు సన్మాన కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్చండూరు/ మర్రిగూడ మండలం మార్చి 15**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామ పంచాయతీ లో మల్టి పర్పస్ వర్కర్లు గా పనిచేస్తున్న ఉరిపక్క అరవింద్,చెపురి స్వామి ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ తన నెల వేతనం లో చెరో వెయ్యి రూపాయలు కార్మికులకు అదనంగా ఇస్తా అని మాట ఇచ్చి మొదటి నెల గా ఆదివారం చెరో వెయ్యి రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్ ఉపసర్పంచ్ జనగం నరసమ్మ, వార్డ్ సభ్యులు బుర్ర రమణమ్మ,గంట సంతోష,గంట రాజు,మెతరి సైదులు, కొలుగూరి ప్రవీణ్, అచ్చిని ముత్యాలు,గంట అంజయ్య తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా మంచర్ల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

## నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన శ్రీనివాస్

**శంషాబాద్. మార్చ్ 15. నేషనలిస్ట్ వాయిస్**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను శంషాబాద్ పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ ప్రదీప్ రెడ్డి. మడపతి నరేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో పటాకులు కాల్చి, శ్రీనివాస్ తో కేక్ కట్ ఛేహించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంచర్ల శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన రాజకీయ జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు కోలన్ ప్రదీప్ రెడ్డి , మడపతి నరేందర్ మాట్లాడుతూ శ్రీనివాస్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నగండు రాజేందర్, సలివేంద్రి వెంకట్ రెడ్డి, మాదిరెడ్డి శివా రెడ్డి, పెట్రోల్ సాయి, వీరమళ్ళ హన్మంత్ ముదిరాజ్, గుంటి చరణ్, మంచర్ల కిట్టు, ఎం. మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## పాల్గొన్న ఎమ్మెల్సీ: నెల్లికంట సత్యం

## మునుగోడు శాసనసభ్యులు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం మార్చి 15**

నల్గొండ జిల్లా చండూరు మండలం బోడంగిపర్తి గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. బంగారిగడ్డ గ్రామంలో 1 కోటి 43 లక్షల వ్యయంతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి. చండూరు మండల ప్రజల కు సరిపోయే విధంగా మౌలిక సదుపాయాల కల్పనతో భవనాన్ని నిర్మించాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచన చేయడం జరిగింది. స్థలం విషయంలో అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడుతానన్న ఎమ్మెల్యే. నెర్మట గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య భవనానికి నెల్లికంటి సత్యం తో రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమం అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన యుగంధర్ కూచిపూడి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 15**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు. తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, యువనేత తుమ్మల యుగేందర్ నేడు నయాబజార్ కాలేజ్ గ్రౌండ్స్ (కాల్వ వొడ్డు) సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, అందరినీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సోదరభావానికి, స్నేహానికి ప్రతీకగా సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉంది.“



# ఉత్సాహంగా ఎన్ ఎస్ ఎస్ శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం మార్చి 15**

నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిబిరంలో భాగంగా విద్యార్థులు గ్రామ వీధులను శుభ్రపరచడం,చెత్త తొలగించడం ,గ్రామాభివృద్ధి కోసం యువత ముందుకు రావాలని శిబిరం సందర్భంగా ఉపాధ్యాయులు, నిర్వాహకులు సూచించారు. గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద పిచ్చి మొక్కలు,చెట్లు తొలగించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్, పిఓ డాక్టర్ ఐతరాజు శ్రీనివాసులు,బాలసైదులు, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, పద్మజ,జ్యోతి, ప్రమీల,సంధ్య, సునీత,వెంకన్న కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 15, పినపాక ప్రతినిధి.**

ఈరోజు అశ్వాపురం గ్రామ పంచాయతీ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ పంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యవంత మైన వాతావరణంలో ప్రజలు జీవించేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయం అనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుళ్ళూరీ ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి కందిమళ్ల శ్రీకాంత్, వార్డు సభ్యులు వేములపల్లి హసిత, ఎ. ధనలక్ష్మి, ఎష్ట్ర.అనుపమ,ఎ. కౌసల్య,ఐ బాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కృషి నిజాయితీ ఉంటే మనుషులు రుషులవుతారనే మాటకు డ్రైవర్ ఇట్లూరి మహేష్ సాక్ష్యం

**- తెలంగాణ ఆర్టీసీ మణుగూరు డిపో ఇట్లూరి మహేష్ కు తిరుపతి పట్టణ వేదికగా సేవరత్న నేషనల్ అవార్డు**

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 15, పినపాక ప్రతినిధి.**

నిజాయితీ పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమని నిరూపించి.. ఎందరికో ఆదర్శంగా నిలిచారు మన అశ్వాపురం మండలశీ గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇట్లూరి మహేష్ ఆయన విధి నిర్వహణలో నిజాయితీకి ప్రాణం పోశారు... దొరికిన సొమ్మును రెండో కంటికి తెలియకుండా దోచేస్తున్న ఈ రోజుల్లో జీవిత ప్రయాణంలో తను పడ్డ కష్టాలను... ఇతరుల కష్టాలుగా పోల్చుకుని పరుల సొమ్మును తిరిగి ఇచ్చే సేవను నేర్చుకున్నాడు మహేష్ ఆ సేవనే ఇప్పుడు డ్రైవర్ మహేష్ ను ఉత్తమ సేవారత్న నేషనల్ అవార్డు వైపు నడిపించింది.తెలంగాణ ఆర్టీసీ అధికారుల మన్ననల అభిమానాన్ని సొంతం చేసుకొని తన మన అనే బేధం చూపకుండా తనదైన శైలిలో విధి నిర్వహణలో అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొంది శభాష్ అనిపించుకొని ఈ రోజు సేవరత్న నేషనల్ అవార్డు అందుకున్న డ్రైవర్ ఇట్లూరి మహేష్ కు అభినందనలు వర్షం కురిపిస్తున్నారు అశ్వాపురం మండల ప్రజలు.






# రంజాన్ మాసం మనకు నేర్పే మంచి విషయాలు అని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 15**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అస్లాంఖాన్ ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. ఏలూరి శ్రీనివాసరావు , టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు, ఇది ఆత్మశుద్ధి చేసుకునే నెల. ఈ పవిత్ర మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపైకి అవతరించింది. అందుకే ముస్లిం సోదరులందరూ ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పండగ ప్రాముఖ్యత వివరించారు,సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా ఉండటం వల్ల మనసుపై నియంత్రణ, క్రమశిక్షణ పెరుగుతాయని, మన దగ్గర ఉన్న సంపదలో కొంత భాగాన్ని పేదవారికి దానం చేయాలని,ఆకలి విలువ ఏమిటో తెలిసినప్పుడే, తోటివారి ఆకలిని తీర్చాలనే ఆలోచన వస్తుంది, కోపాన్ని వదిలేసి, అందరితో ప్రేమగా మెలగడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశమని, రంజాన్ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం మరియు ఐక్యతను పెంపొందిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 'ఇఫ్తార్' విందుల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతికి ఒక గొప్ప నిదర్శనం, అల్లాహ్ ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎండి ముజాహిద్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎండి సలీం టీ ఎస్ మెస గౌరవ అధ్యక్షులు ఎండి అసలం ఖాన్, టీ ఎస్ మెస, అధ్యక్షులు సయ్యద్ ఏ జిలాని, టీ ఎస్ మెస, ముఖ్య కార్యదర్శి టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు టీ ఎన్జీ స్ కర్యదర్శి వేలాద్రి మోదుగు యుటిఎఫ్ అధ్యక్షులు యుటిఎఫ్ కార్యదర్శి షేక్ రంజాన్ అలీ టీజీవో హౌసింగ్ కార్యదర్శి డాక్టర్ పి. విజయకుమార్ పిఆర్టియు మాజీ అధ్యక్షులు వైవి వెంకటేశ్వర్లు టీహెచ్ డబ్ల్యు ఫోరమ్స్ అధ్యక్షులు కే రుక్మారావు టీ ఎస్ మెస అసోసియేట్ ప్రెసిడెంట్ యాకుబ్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే హసన్ పాషా, వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ గఫూర్, షేక్ సమద్,మహమ్మద్ అబ్దుల్ సత్తార్, ఎండి హసీనా బేగం, జాయింట్ సెక్రెటరీ షేక్ జానీ మియా, షేక్ బాబు, ఈసీ మెంబర్ సయ్యద్ సోహెల్, మైనార్టీ ఉద్యోగులు యాకుబ్ పాషా, షేక్ వహీద్, మరియు భారీ ఎత్తులో మైనార్టీ ఉద్యోగులు మహిళలు అందరు పాల్గొని విజయవంతం చేశారు







# గ్రామపంచాయతీ సిబ్బందికి బీమా బాండ్లు అందజేసి

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయతీ సిబ్బందికి సన్మానం చేసిన స్థానిక సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి**

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండలం సర్వేపల్లి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి బీమా బాండ్లను అందజేశారు.ప్రమాదాలు లేదా అనుకోని పరిస్థితుల్లో కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ బీమా బాండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.గ్రామ అభివృద్ధి,పారిశుధ్య నిర్వహణలో విశేష సేవలు అందిస్తున్న సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మచ్చ రాజు,కొమ్ము స్వామి, వి బి కే.ఏశబోయిన లావణ్య, ఏశబోయిన సత్యనారాయణ, మచ్చ అండాలు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముందుండి ప్రభుత్వానికి సహకరిస్తూ గ్రామాభివృద్ధిలో మా వంతు కృషిచేసి సర్పంచ్ కి, గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తామని సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వనమా వాసు అగ్ర నాయకురాలు నందమూరి సుహాసిని

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 15**

వేంసూర్ మండలం లచ్చన్నగూడెం గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వనమా వాసు. వేదిక మీద ఉన్న తెలుగు దేశం పార్టీ తెలంగాణ అగ్ర నాయకురాలు నందమూరి సుహాసిని. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, నామా ఉపేందర్, గడిపూడి.వెంకటేశ్వరావు,నల్లమోతు సత్యనారాయణ, కర్నాటి అశ్వనికుమార్, రాయల కోటేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, చుండూరు రాజా రాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, పరిటాల నాగార్జున, పెమ్మసాని హరీష్, అశోక్, మల్లెంపాటి లహరిన్, అమీన్ సాహెబ్, చావా రఘు, జాస్తిపల్లి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ దేవాండ్ల రాంబాబు.



# చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందిస్తున్న నగర మేయర్ పూనకొల్లు నీరజ

ప్రసంగిస్తున్న ముఖ్య అతిథి నగర మేయర్ పునుకొల్లు నీరజ.

. మాట్లాడుతున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య.

గ్రాడ్యుయేషన్ డే లో నృత్యాలు ప్రదర్శిస్తున్న పాఠశాల చిన్నారులు.

అంబరాన్నంటిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.

--చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించిన నగర మేయర్ పూనకొల్లు నీరజ, కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ సుకన్య.

--కనువిందు చేసిన చిరు మువ్వల సందడి.

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 15,**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సంబురాలు అంబరాన్నంటాయి. డిజిటల్ లైట్ల వెలుగుల్లో అతిపెద్ద వేదికపై చిన్నారులకు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పట్టాలు అందుకున్న చిన్నారులు మురిసిపోయారు. చిరుమువ్వల సందడితో నృత్యాలు చేస్తూ అతిథులను , తల్లిదండ్రులకు చిన్నారులు స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు నగర మేయర్ పూనకొల్లు నీరజ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ఈ పాఠశాలలోని చిన్నారులు ఒత్తిడి లేని చదువులతో స్వేచ్ఛగా ఆడుతూ పాడుతూ గ్రాడ్యుయేషన్ డే పట్టాలు అందుకోవడం హర్షనీయంఅన్నారు. చిన్నారులు స్టేజి పైకి ధైర్యంగా వచ్చి మురిసిపోతూ గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకోవడమే కాకుండా హుషారుగా నృత్యాలు ప్రదర్శించడం ముచ్చటేస్తుందని తెలిపారు. చిన్నారుల నుంచి మొదలుకొని ఐదవ తరగతి విద్యార్థుల వరకు ప్రాథమిక విద్యను అందించడంలో ఖమ్మం నగరంలో తిరుగులేని విద్యాసంస్థగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యా సేవలు అందించడం గర్వించదగిన విషయం అన్నారు. విద్యార్థులను ఆల్ రౌండర్ లు గా తీర్చి దిద్దుతున్న స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు తల్లిదండ్రులు ఎల్లప్పుడూ తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో విద్యను అందించడం వలన గత 14 సంవత్సరాలుగా తల్లిదండ్రులు తమ పాఠశాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే అనేది చిన్నారులలో మధుర జ్ఞాపకంగా నిలిచిపోవాలనే ఉద్దేశంతో ఈ వేడుకను గ్రాండ్ గా నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ చిన్నారులపై ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామని చిన్నారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక విద్యా విధానం ద్వారా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి ఎం అండ్ హెచ్ ఓ కళావతి భాయి ,స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు . సభలో గ్రాండ్ పేరెంట్స్, పేరెంట్స్ వేదికపై తమ చిన్నారులకు స్మార్ట్ కిడ్జ్ పాఠశాల అందిస్తున్న ఒత్తిడి లేని విలువలతో కూడిన విద్యను నేర్పుతున్న విధానాన్ని ప్రశంసించారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్









పట్టాలు అందించారు. డిజిటల్ లైట్ల వెలుగుల్లో గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకున్న చిన్నారులు పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలలో కనువిందు చేశారు. సాంప్రదాయ, జానపద, సినిమా పాటలకు స్టెప్పు లేస్తూ కేరింతలు కొడుతూ వేదికపై సందడి చేశారు. తమ చిన్నారులు గ్రాండ్ గా వేదికపై గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకోవడం నృత్యాలతో అలరించడంతో తల్లిదండ్రులు మురిసిపోయారు.

## ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న బీ ఆర్ ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 అమీన్‌పూర్ న్యూస్**

అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో ప్రజల సమస్యలను తెలుసుకున్న దీ=రా నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలను సందర్శించిన దీ=రా నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు, అక్కడి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.కాలనీలలో ఉన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి పలు సమస్యలను స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఓపికగా విన్న ఐలపూర్ మాణిక్ యాదవ్ , సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకోవడం తన బాధ్యత అని, అమీన్‌పూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎప్పుడూ ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పటాన్ చెరు లో ముస్లింలకు ఈద్ తోఫాల పంపిణీ

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్ చెరు న్యూస్**


పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని..ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వివిధ మసీదుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ కానుకలను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముస్లింల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. రంజాన్ పండుగ రోజున నిరుపేద ముస్లింలు ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలన్న లక్ష్యంతోనే కెసిఆర్ ప్రభుత్వం రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.



## పాశమైలారం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్ చెరు న్యూస్**

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, మాజీ జడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, కౌన్సిలర్లు సంధ్య నవీన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చందు, రాజ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ముబారక్‌పూర్-ఏ, వెల్టూర్ గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 సదాశివపేట న్యూస్**

సదాశివపేట మండలంలోని ముబారక్‌పూర్ఏ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (చీ=జు+రా) నిధుల ద్వారా మంజూరైన రూ.7 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు శంకుస్థాపన చేశారు. అనంతరం వెల్టూర్ గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సుధీర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, వెల్టూర్ లక్ష్మారెడ్డి, సర్పంచులు నవీన్ కుమార్, తొంట కృష్ణ తదితరులు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 పటాన్ చెరు న్యూస్**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం మినీ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరలో ఫంక్షన్ హాళ్లు అందించాలన్న లక్ష్యంతో మినీ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి గ్రామదేవతల ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 జిన్నారం న్యూస్**


గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డు చౌదరి గూడెం గ్రామంలో ఏప్రిల్ 3న నిర్వహించనున్న బొడ్రాయి గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లగండ్ల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు చైర్మన్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఈదుల నాగులపల్లి కట్ట మైసమ్మ దేవాలయం జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 రామచంద్రాపురం న్యూస్**

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో గల శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అమీన్ పూర్ డివిజన్ లో పలు శుభకార్యాలకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్

**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 అమీన్ పూర్ న్యూస్**

అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన వివిధ శుభకార్యాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్. పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని దయారాలో నూతనంగా ప్రారంభం అవుతున్న ఎస్‌పీఐ ఎస్ స్టార్ హైట్స్ వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పటాన్‌చెరు ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి , మెట్టు కుమార్, తోట అంజయ్య బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంచర్ ప్రారంభాన్ని శుభాకాంక్షలు తెలుపుతూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.అలాగే సుల్తాన్‌పూర్ కి చెందిన లక్ష్మీనారాయణ కుమారుడి నిశ్చితార్థ కార్యక్రమంలో ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.అనంతరం ఐలాపూర్ గ్రామంలో జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలతో ఎప్పటికప్పుడు మమేకమై వారి ఆనందం, దుఃఖాలలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఐలాపూర్ మాణిక్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



**నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 16 శేరిలింగంపల్లి న్యూస్**

చందానగర్ డివిజన్ ఇంద్ర నగర్ బస్తి లో ఉన్న మజీద్- ఈ- ఉస్మాన్-ఈ- గాని మజీద్ లో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రషీద్,కసిమ్,ఇస్మాల్, సలీం, ఇబ్రహీం,ప్రకాష్,గౌస్,ప్రమోద్,ఆనంతరెడ్డి, శ్రీను,అంజి,శేఖర్,తదితర బస్తి వాసులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656